
# ఆత్మబలం

శారదా అశోకవర్ధన్

శంకరశాస్త్రికి ఇద్దరు కొడుకులూ, ఒక కూతురూ. తండ్రితాతల నుంచి సంక్రమించిన పౌరోహిత్యాన్ని దృష్టిలో పెట్టుకుని, పౌరోహిత్యానికి, శుభానికీ, అశుభానికీ కూడా కావలసిన శ్లోకాలూ, వాటి అర్ధతాత్పర్యాలూ, అన్నీ క్షుణ్ణంగా నేర్చుకుని, ప్రతీ కార్యక్రమం నిర్వహణలోనూ తనకు తానే సాటి అనిపించుకున్నారు. దానికి తోడు నోరు మంచిదైతే, ఊరు మంచిదే అన్నట్టు, శంకరశాస్త్రిగారి స్వభావం.నిదానం, వాక్శుద్ధి, చిత్తశుద్ధి, సమయపాలనా-ఇవన్నీ కూడా అందర్నీ ఆకర్షించేవి. అందుకే ఇంట్లో ఏ కార్యక్రమానికైనా శంకరశాస్త్రి గారే కావాలని కోరుకునే వారందరూ. అతని సంపాదన కూడా మూడు పువ్వులూ ఆరు కాయలుగా సాగిపోతోంది.

భార్య పావని అన్ని విధాలా శాస్త్రిగారికి అనుకూలవతియైన భార్య. కొడుకులు రమేశ్, సురేశ్ మాత్రం శంకరశాస్త్రిగారి వృత్తి పట్ల విముఖతని పెంచుకున్నారు.



దానికి కారణం, చిన్నప్పుడు, బళ్లో పిల్లల ఇళ్లకి, శుభాశుభాలకి తండ్రి పౌరోహిత్యానికి వెళ్లడం, అతని సంపాదన ఏదో అడుక్కు తెచ్చిన సం పాదనగా వాళ్లు భావించడం మాత్రమే! దానికి తోడు కొన్ని చిత్రాలలో పురోహితులను గౌరవప్రదంగా కాక, హాస్యం ప్రదర్శించే జోకర్లలాగానూ, బ్రోకర్లలాగానూ చిత్రించడం, వారి వేషధారణనూ, పిలకనీ, వెక్కిరించడం లాంటి పన్లు, రమేశ్, సురేశ్‌ల హృదయాలను గాయపర్చాయి. ప్రాణం పోయి నా వాళ్లు ఈ పౌరోహిత్యం చెయ్యకూడదనుకున్నారు. అందుకే పదో తరగతి కాగానే, ఇంటర్‌లో లెక్కల గ్రూపు తీసుకుని, రమేశ్ ఇంజినీరింగ్‌లో చేరాడు. సురేశ్ కామర్స్ తీసుకుని బి.కాంలో చేరాడు.

కూతురు ఇందిరాదేవి మాత్రం పదో తరగతితో చదువుకు స్వస్తి చెప్పి, తల్లికి తరచు అనారోగ్యం కలగడంతో, ఇంట్లోనే వుంటోంది. కానీ, సమయం చిక్కినప్పుడల్లా, తండ్రి చెప్పే శ్లోకాలూ అర్ధతాత్పర్యాలూ, వైదికకర్మలకు సంబంధించిన విషయాలన్నీ సేకరిస్తూ, వాటిని వల్లె వేస్తూ వస్తోంది.

ఒక రోజున "ఏమండీ! అందరూ అడుగుతున్నారు. మీ ఇందిరకి పెళ్లెప్పుడు చేస్తారని. దానికీ రేపు కార్తీకమాసానికి ఇరవై ఏళ్లు పూర్తవుతాయి. మంచి సంబంధం చూడండీ" అంది పావని, టాబ్లెట్ నోట్లో వేసుకుని నీళ్లు తాగుతూ, శాస్త్రిగారితో.

"నాకూ చెయ్యాలనే వుంది. ఇద్దరు పిల్లలకి ఫీజులూ, పుస్తకాలూ, నీ మందులూ, ఇంటి ఖర్చులు పోను, ఇందిర పెళ్లికి, కాణీ మిగల్లేదు.

దాని పెళ్లికోసమని వెనకేసిన డబ్బంతా, రమేశ్, ఫీజుకీ పుస్తకాలకీ అయిపోయింది. వాడి చదువైపోయి ఉద్యోగం వచ్చేస్తే, తదుపరి కార్యక్రమం ఇందిర పెళ్లే. నువ్వనవసరంగా, బెంగ పెట్టుకోకు. నీ షుగరూ, బీ.పీ. ఎక్కువవుతాయి" అన్నారు శంకరశాస్త్రి గారు, భార్యకి ధైర్యం చెబుతూ.

"ఏం చేసినా, ఎన్ని మందులు మింగినా, నా రోగం కుదరడం లేదు" అంది పావనమ్మ, నెత్తి కొట్టుకుంటూ.

"అలా అధైర్యపడకు పావనీ!" ఓదార్చారాయన.

"మొన్నటికి మొన్న గర్భసంచీ అత్యవసరంగా తీసెయ్యాలని ఆపరేషన్ చేశారా? దానికో పదిహేను వేలైంది. ఇప్పుడేమో ఇదేదో కొత్తరోగం చికెన్ గున్యాట! నా శ్రాద్ధం ఏదో నా బొంద!... అదీ చంపేస్తోంది! జ్వరం తగ్గినా, లేవలేని, నడవలేని దౌర్భాగ్యస్థితి. పాపం, చిన్నవయస్సులో ఆడుతూ పాడుతూ గడపవలసిన సమయంలో ఇంటి పనీ, వంట పనీ అంతా దాని మీదే పడింది. మగపిల్లలిద్దరూ, పూచిక పుల్లైనా తీసి ఇక్కడి దక్కడపెట్టరు" కంటతడి పెట్టుకుందామె.

"పావనీ! నువ్వలా బాధపడి

ఆరోగ్యం ఇంకా పాడు చేసుకుంటే, కష్టాలు ఎక్కువవుతాయి గానీ తగ్గవు. ఊరుకో! అన్నింటికీ ఆ భగవంతుడే వున్నాడు. తప్పక మనకి సహాయం చేస్తాడు" అన్నారు, పావనమ్మ చెంపల మీదుగా కారుతూన్న కన్నీళ్లు తుడుస్తూ, తన బాధను మనసులోనే దిగమింగుకుంటూ.

000

కొన్నేళ్లు గడిచాయి. ఆ ఉదయం ఏడూ పదిహేను నిమిషాలకి పెళ్లి. తెల్లారు జామునే బయుఁదేరి, శాస్త్రిగారు దిల్‌సుఖ్‌నగర్ వెళ్లారు. పెళ్లి తంతు అంతా పూర్తయి, ఇంటికి తిరుగు ముఖం పట్టేసరికి మధ్యాహ్నం రెండున్నరైంది. ఆ దారంతా ఏ వాహనాలూ పోవడం లేదు. శాస్త్రి గారి 'లూనా'ని కూడా ఆపేశారు. 'ఎందుకండీ' అని శాస్త్రిగారు అక్కడి వాళ్లనెవరినో అడిగితే, "కస్తూరిబాయి ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులండీ. ర్యాగింగ్ అంటూ కొత్తగా వచ్చిన విద్యార్థులని తెగ ఏడిపించారుట. ఆడపిల్లల దుస్తులూడ దియ్యడం దగ్గరి నుంచీ అల్లరేనట. ఆ ముఠాకి ఎవడో రమేశ్, ఫైనలియర్ స్టూడెంటు నాయకుడట. పోలీసులూ, లాఠీ ఛార్జీలూ, ఈ గొడవలూ చేసేది బాగా బలిసిన కుటుంబాల నుండి వస్తారు ఈ బరి తెగించిన పిల్లలు. వాళ్లు చేస్తారు. భయభక్తులుండవు. ఎవరినీ లెక్క చెయ్యరు. మామూలు మనబోటివాళ్ల బాధలు వాళ్లకేం అర్థమౌతాయి?" అన్నాడాయన.

శాస్త్రిగారి కళ్లు బైర్లు కమ్మాయి. ఒళ్లు తూలుతున్నట్టయి, పది నిమిషాల పాటు మౌనంగా, నిశ్చేష్టుడై వుండిపోయాడు, గుండె దడదడలాడడంతో! కాస్సేపటికి, పోలీసువాళ్లు చెప్పిన విధంగా ఆ రోడ్డుకాక మరో రోడ్డు పట్టుకుని ఇల్లు చేరుకునే సరికి సాయంత్రం అయిదు గంటలైంది.

చెమటలు కక్కుతూ గుండె చేతితో పట్టుకుని ఇంటికొచ్చిన భర్తని చూసి "ఏమయిందండీ?" అడిగింది పావని.

"ఏం లేదు పావనీ... కొంచెం తలనొప్పిగా వుంది" అంటూ కాళ్లు కడుక్కుని బట్టలు మార్చుకునొచ్చి, భార్య అందించిన కాఫీ తాగి మంచం మీద వాలిపోయారు.

'వయస్సు మీద పడుతోంది కదా! మునపటిలాగా శ్రమ భరించలేకపోతున్నారు' అనుకుని పావనమ్మ కుర్చీలో కూర్చుంది. ఆవిడకీ ఇవాళ ఏమిటో తెగ నీరసంగా వుంది.

"ఏమిటమ్మా అలా వున్నావు' అని ఇందిర అడిగిన ప్రశ్నకి 'ఏముందే, బీపీ ఎక్కువైందేమో!" అంది కుర్చీలో కూర్చునే, మెడ వెనక్కి వాల్చి కళ్లు మూసుకుంటూ.

ఆ రాత్రి శాస్త్రిగారింట్లో యుద్ధమే జరిగింది. "ఏరా రమేశ్! ఇదా నువ్వు చదువుతూన్న చదువు? ఆడపిల్లల మీద అల్లరిచేస్తూ, రోడ్లమీద పడి ఒచ్చే పోయే వాహనాలను ఆపి, ప్రయాణికులందరికీ ఇబ్బంది కలిగిస్తూ, ర్యాగింగూ, గీగింగూ అనుకుంటూ అల్లరి చెయ్యడమా నువ్వు చేస్తూన్న పని?" అడిగారు గట్టిగానే శాస్త్రిగారు తండ్రి హోదాలో.

"ఓ... మీకెలా తెలిసింది?" ఆశ్చర్యంగా చూస్తూ అడిగాడు రమేశ్.

"అది సమాధానం కాదు. నువ్వు చేసిన వెధవపన్ల గురించి అడుగుతున్నాను" అన్నారాయన.

**ఆంధ్రప్రభ ఆదివారం అనుబంధం-**
**ఎ.వి.కె.ఎఫ్. (అమెరికా) కలిసి నిర్వహించిన దీపావళి కథల పోటీలో**
**సాధారణప్రచురణకు స్వీకరించిన కథ**

"అసలు మీకు 'ర్యాగింగ్'అంటే ఏమిటో తెలుసా? నా పిచ్చి గానీ మీకెలా తెలుస్తుంది? మీరేమైనా కాలేజీ కెళ్లారా, చదువుతున్నారా? పెళ్లి భోజనాలూ, పిండాల భోజనాలూ భోంచెయ్యడం తప్పితే మీకేం తెలుసు ఆ గొడవ?" హేళనగా అన్నాడు, రమేశ్. ఈ మాటలు ఇంకెవరన్నా, బహుశా, శాస్త్రిగారు అంత బాధ పడే వారు కాదేమో! కానీ,కన్న కొడుకు తనని ఇంత వరకూ ఎవరూ అనని మాటలతో, కొంచెమైనా గౌరవం లేకుండా, అలా అనడం భరించలేకపోయారు. చెంప మీద ఛెళ్లున ఒక్క దెబ్బ వేశారు.

"అసలు మీకు 'ర్యాగింగ్'అంటే ఏమిటో తెలుసా? నా పిచ్చి గానీ మీకెలా తెలుస్తుంది? మీరేమైనా కాలేజీ కెళ్లారా, చదువుతున్నారా? పెళ్లి భోజనాలూ, పిండాల భోజనాలూ భోం చెయ్యడం తప్పితే మీకేం తెలుసు ఆ గొడవ?" హేళనగా అన్నాడు, రమేశ్.

ఈ మాటలు ఇంకెవరన్నా, బహుశా, శాస్త్రిగారు అంత బాధ పడే వారు కాదేమో! కానీ, కన్నకొడుకు తనని ఇంత వరకూ ఎవరూ అనని మాటలతో, కొంచెమైనా గౌరవం లేకుండా, అలా అనడం భరించలేకపోయారు. చెంప మీద ఛెళ్లున ఒక్క దెబ్బ వేశారు.

ఊహించని ఈ సంఘటనకి, పావనమ్మ, ఇందిరా భయకంపితులయ్యారు.

రమేశ్ కూడా క్షణం మౌనంగా ఉండి, వెంటనే ఒక సూట్‌కేసులో తన పుస్తకాలూ, బట్టలూ సర్దుకుని ఇంకెప్పుడూ ఆ ఇంటికి తిరిగి రాననీ, తను చచ్చానని అనుకోమని చెప్పి, వెళ్లిపోయాడు. ఆపడానికి ప్రయత్నించిన పావనమ్మని ఒక్క తోపు తొయ్యడంతో ఆవిడ తూలిపడబోయి, తలుపు చెక్కని పట్టుకుంది.

శాస్త్రిగారి తాలూకు బంధువులూ, స్నేహితులూ రమేశ్ కాలేజీకెళ్లి బతిమాలినా, అతడు తిరిగి రాలేదు. ఫైనల్ పరీక్షలు రాసి, దుబాయి కెళ్లడానికి ఎలాగో కొందరు పెద్దల సహాయంతో పాస్‌పోర్టు సంపాదించి, ఉద్యోగం కూడా తెచ్చుకుని, తల్లికీ, తండ్రికీ ఒక్క మాట కూడా చెప్పకుండా వెళ్లిపోయాడు.

ఇక కొడుకు కంటికి కనబడడన్న దిగులుతో మంచం పట్టారు శాస్త్రిగారు. దానికి తోడు, పెరాలిసెస్ స్ట్రోకొచ్చి, ఎడమకాలూ, ఎడమచెయ్యీ పడిపోయాయి. దాంతో పౌరోహిత్యం కూడా చెయ్యలేని నిస్సహాయస్థితి. ఇప్పుడు వాళ్ల ఆశలన్నీ సురేశ్ మీదే. కానీ చేతికందిన పెద్దకొడుకు సహాయంతో, కూతురి పెళ్లి చెయ్యాలనుకున్న ఆశలు నీరుగారిపోయి, ఇందిరని చూసినప్పుడల్లా, అతడికి కన్నీళ్లాగడం లేదు.

అలా కొన్ని నెలలు గడిచిపోయాయి. సురేశ్ చేతికి డిగ్రీ వచ్చింది. చీకట్లో చిరుదీపంలా, శాస్త్రిగారిలో కాస్త ఆశ జనించింది. సురేశ్ ఏవేవో బ్యాంకు పరీక్షలు రాశాడు. ఏవేవో కంపెనీలకి ఇంటర్వ్యూలకి వెళ్లాడు. పావనమ్మ రోజూ ఎందరి దేవుళ్లకో. మొక్కుతూనే ఉంది.

ఒక రోజున సురేశ్‌కి, విజయా బ్యాంక్‌లో ఉద్యోగమొచ్చిందని, ఉత్తరం వచ్చింది. ఆ రోజు ఇంటిల్లిపాదికీ పండగే! పావనమ్మ నగలన్నీ అమ్మేసినా, చదువుల కోసమనీ, ఇంటి ఖర్చుల కోసమనీ. సురేశ్‌కి బ్యాంకులో వుద్యోగం వొచ్చినందుకు, తమ కష్టాలన్నీ గట్టెక్కాయని సంతోషించారు.

ఆరు నెలలు హాయిగానే గడిచిపోయాయి. సురేశ్ జీతం తెచ్చి తల్లిచేతిలో పోస్తున్నాడు. కానీ, ఏం గ్రహచారమో ఏమో, ఒక శుభోదయాన చెప్పాపెట్టకుండా, సురేశ్ కడపకి ట్రాన్స్‌ఫర్ చేయించుకుని వెళ్లిపోయాడు, తల్లి పేరు మీద ఒక ఉత్తరం రాసిపెట్టి. వణుకుతూన్న చేతులతో ఆ ఉత్తరాన్ని, శాస్త్రిగారికి చదివి వినిపించింది పావనమ్మ. అందులో ఇలా వుంది.

"ప్రియమైన అమ్మానాన్నలకు, నా చివరి నమస్కారం. మీతో తిన్నగా మాట్లాడే ధైర్యం లేక, ఇలా ఉత్తరం రాస్తున్నాను. మీరీ ఉత్తరం చదువుకునేసరికి నేను ఈ వూళ్లో వుండను. నేను కాలేజీలో చదువుకునేటప్పుడే, ఒకమ్మాయిని ప్రేమించాను. ఆ

అమ్మాయి పేరు మేరీ. ఆమె నాకు చాలా సహాయం చేసింది. ఆమె వాళ్ల తల్లిదండ్రులకి ఒక్కర్తే కూతురు. ఆమెని చేసుకునే వాడు, ఇల్లరికానికి ఒప్పుకోవాలి. మేరీ ఇష్ట ప్రకారం, నేను ఒప్పుకున్నాను. వాళ్ల చలవ వల్లే నాకీ బ్యాంకు ఉద్యోగం వచ్చింది. మేరీ పెళ్లికి ఒత్తిడి చేస్తోంది. వాళ్ల నాన్న నన్ను కడప బ్రాంచికి బదిలీ చేయిస్తానన్నారు. నాకు తెలుసు మీరు ఈ పెళ్లికి ఒప్పుకోరని. క్షమించండి మిమ్మల్ని బాధ పెడుతున్నందుకు.

''ఇట్లు

''మీ సురేష్.''

రమేశ్ ఇల్లు విడిచి వెళ్లిపోతుంటే శాస్త్రి గారికి కాలూ, చెయ్యీ పడిపోయాయి. సురేశ్ వెళ్లి పోయాడని తెలిశాక, గుండెబద్దలైపోయి నోరు మూతబడిపోయింది. ఆయన ప్రాణా లు అనంతవాయువుల్లో కలిసిపోయాయి.

ఎంత బాధైనా, చెయ్యవలసిన కార్యక్రమాలు చెయ్యక తప్పదు కదా! ఎవరు చేస్తారు, ఇద్దరు కొడుకులూ లేరు. అందరూ గుసగుసలు పోతున్నారు. ఎవ్వరూ సమాధానం చెప్పడం లేదు. అయినవాళ్లెవ్వరూ కూడా ముందుకు రావడం లేదు. అందరిలోనూ నిశ్శబ్దమే!

ఆ నిశ్శబ్దాన్ని చీల్చుకుంటూ ఒక గొంతు వినిపించింది. ''నేను చేస్తాను... నేనే చేస్తాను'' ఆశ్చర్యంగా అందరూ అటు చూశారు. చేతిలో కుండ పట్టుకుని, కాలుతూన్న నిప్పుకణాల్లాంటి కళ్లతో భద్రకాళిలా నుంచుంది ఇందిర. ఎవ్వరి సమాధానం కోసం ఎదురు చూడలేదు. తండ్రి దగ్గర నుంచి ప్రాప్తించిన శ్లోకాలు చదువుతూ, తల్లిని ఓదార్చి, కర్మకాండ అంతా తనే పూర్తి చేసింది ఇందిర.

ఆశ్చర్యపోయారు కొందరు. అసహ్యించుకున్నారు మరి కొందరు.

''అది ఆడదేనా? రాక్షసి!'' అన్నారు ఎవరెవరో. ఏవీ పట్టించుకోలేదు ఇందిర. అంతే కాదు. తండ్రి అడుగుజాడల్లో అడుగులేస్తూ ఆ వృత్తినే, చేబట్టిందామె. ఆమె దృష్టిలో వేదకాలం నాటి గార్గీ, మైత్రేయీ వంటి మహామహిళలు మెదిలారు. గాయత్రీదేవికి నమస్కరించి, వివాహాదికార్యక్రమాలన్నీ నిర్వహించడానికి నిర్ణయించుకుంది. అచేతనంగా పడున్న తల్లి ఆమెని ఆపలేకపోయింది. ఆమె ఎంచుకున్న తోవే, తల్లికీ, తనకీ నిలువ నీడ నిచ్చింది.

000

ఉచ్ఛారణలోనూ, క్రమశిక్షణలోనూ, మంచితనంలోనూ. 'తండ్రికి తగ్గ తనయ' అని పేరు తెచ్చుకుంది ఇందిర. తనని కోరివరించిన విశ్వనాథశాస్త్రికి భార్య అయింది ఒక శుభముహూర్తాన.బంధువులు వెలేశారు, పెళ్లికి ఎవ్వరూ రాలేదు శంకరశాస్త్రి గారి కర్మకాండ ఇందిర చేసిందని వాళ్లకి కోపం.

''వాళ్లందరికీ దూరమైతే ఎలాగమ్మా?'' అంది, లోకం పోకడ పూర్తిగా తెలియని పావనమ్మ.

''అయితే వాళ్ల ఇళ్లలో ఊడిగం చేసుకుంటూ మనం బతకాలా? అమ్మా. ఈ రోజుల్లో ఆడపిల్లలు, పోలీసుద్యోగాలు చేస్తున్నారు. బస్సు డ్రైవర్లుగా, కండక్టర్లుగా పని చేస్తున్నారు. విమానాలు నడపడం దగ్గరి నుంచి, అంతరిక్షంలో ప్రయాణాల దాకా దేనికీ జంకడం లేదు. పాడుపన్లు చేస్తే భయపడాలి గానీ, మన కాళ్ల మీద మనం స్వసంపాదనతో నిలబడి, ఆత్మగౌరవాన్ని కాపాడుకోవడం తప్పా అమ్మా? నాన్న దగ్గర నేర్చుకున్న నా చదువు వృథా కాకూడదు. ఏ వృత్తీ నీచమైనది కాదు, చివరికి కాటికాపరి వృత్తి కూడా. కొంపలు కూల్చడం, పీకలు తెగెయ్యడం వంటి వికృతవ్యవహారాలూ, దొంగతనాలూ, దోపిడీలూ తప్పు. న్యాయంగా పని చేస్తూ గౌరవంగా బతకడం తప్పు కాదమ్మా. వృత్తికి ఆడ వృత్తీ, మగ వృత్తీ అంటూ ఏమీ లేదు. తిరుపతిలో ఇప్పుడు క్షౌరకర్మలు, ఆడవారు నిర్వహించడం లేదా?'' వాదించింది ఇందిర.

పావనమ్మకి సమాధానం దొరకలేదు. ఇందిర పుణ్యమా అంటూ, తిండీ, బట్టకీ, మందులకీ, ఏ లోటూ లేకుండా జరిగిపోతోంది.

విశ్వనాథశాస్త్రి తల్లిదండ్రులూ బాగా చదువుకున్నవారే. తండ్రి రామశాస్త్రి కాశీలో పౌరోహిత్యం చేస్తూ మొన్నీమధ్యనే, న్యూ జెర్సీ దేవాలయంలో, పండితులు కావాలన్న ప్రకటన చూసి, వారు అప్లికేషన్ పెట్టుకోగా, ఎంపికైఅక్కడి శివాలయానికి ప్రధానార్చకులుగా వెళ్లారు. వెళ్లే ముందే, విశ్వనాథశాస్త్రి పెళ్లి, ఇందిరతో చేసి వెళ్లారు. కొన్నాళ్లయ్యాక వీళ్లనీ అక్కడికి పిలిపిస్తానని చెప్పి వాళ్లు బయల్దేరి వెళ్లారు.

''అది ఆడదేనా? రాక్షసి!'' అన్నారు ఎవరెవరో. ఏవీ పట్టించుకోలేదు ఇందిర. అంతే కాదు. తండ్రి అడుగుజాడల్లో అడుగులేస్తూ ఆ వృత్తినే, చేబట్టిందామె. ఆమె దృష్టిలో వేదకాలం నాటి గార్గీ, మైత్రేయీ వంటి మహామహిళలు మెదిలారు. గాయత్రీదేవికి నమస్కరించి, వివాహాదికార్యక్రమాలన్నీ నిర్వహించడానికి నిర్ణయించుకుంది. అచేతనంగా పడున్న తల్లి ఆమెని ఆపలేకపోయింది. ఆమె ఎంచుకున్న తోవే, తల్లికీ, తనకీ నిలువ నీడ నిచ్చింది.

000

ఇందిరకి తన వూరినీ, కన్నతల్లినీ వదిలి వెళ్లాలని లేదు. కారణం తను సాధించుకోవాలన్న లక్ష్యం ఇక్కడైతేనే సాధ్యమవుతుంది. అనతికాలంలోనే ఆమె 'ఈశ్వర సేవా సమితి' పేరుతో ఒక సంస్థను స్థాపించింది. మహిళాపురోహితులవ్వాలనుకునే వారికి శిక్షణ ఇవ్వడం ప్రారంభించింది. పురుష పురోహితుల అలసత్వం, ఉదాసీన వైఖరులతో అలసి విసిగిపోయిన వారికిది చక్కటి పరిష్కారం. 'నాలుగు నెలలు' శిక్షణకాలం. నెలకి వంద రూపాయలు ఫీజు. విశ్వనాథ శాస్త్రిగారు పౌరోహిత్యకార్యక్రమాలకు వెళుతున్నారు. ఇందిరగారు, శిష్యులను తయారుచేసే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. వారి వైవాహికజీవనఫలం, బాబు విక్రాంత్, పాప విజేత. ఇద్దరూ బళ్లో పాఠాలతో పాటు, రకరకాల శ్లోకాలూ, అర్థాలూ, అన్నీ నేర్చుకుంటున్నారు.

ఇందిర స్థాపించిన 'ఈశ్వరసేవాసమితి' ఇంత స్వల్పకాలంలోనే అంత పురోభివృద్ధి సాధించడానికి, పౌరోహిత్యం చేసే పురుషుల సంఖ్య రానురాను తగ్గడం, ఆడవాళ్లలో ఏదో ఒక వృత్తి చేతబట్టి ధనార్జన చేసి కుటుంబానికి వేణ్ణీళ్లకి చన్నీళ్లలా ఆదుకోవాలనే సంకల్పబలం పెరగడం కూడా కారణాలే అంటుంది ఇందిర. పైగా పెద్ద పెద్ద పట్టణాలలో అవసరానికి పురోహితులు దొరకకపోవడం కూడా, ఈ సమితిలో శిక్షణ పొందేవారి సంఖ్య పెరగడానికి హేతువు అంటుందామె.

కారణం ఏదైతేనేమి? అవసరం వల్లనైతేనేమి, వృత్తిలో సంస్కరణలు ప్రవేశపెట్టే ఉద్దేశంతోనే అయితేనేమి, మహిళలు, ఈ వృత్తిలోకి ప్రవేశించి మరో అడ్డుగోడని పగలగొట్టారు అంటుంది ఇందిరావిశ్వనాథశాస్త్రి

''అది అక్షరాలా నిజం కదూ? 'ముదితల్ నేర్వగలేని విద్య కలదే ముద్దార నేర్పించినన్' అన్న చాటువులో, ఎంత సత్యం వుంది!'' అంటారు విశ్వనాథశాస్త్రిగారూ, నవ్వుతూ.

''ఏ విద్య నేర్చుకున్నా సరే, అదే ఆడవారికి ఆత్మబలం!'' అంటుంది ఇందిర. మనం, ఒప్పుకోవలసిందే కదా!